బుధవారం, తెలంగాణ
08 అక్టోబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# ఉద్యోగ విరమణ సహజం

## శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల అక్టోబర్ 7(నినాదం):** ఉద్యోగ విరమణ సహజ అంశమని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిన్న మంగళారం గ్రామ సమీపంలోని పీజీర్ కన్వెన్షన్ లో చిన్న మంగళారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాయులు, పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు "ఎస్. వెంకటయ్య" పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కాలె యాదయ్య పాల్గొని శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సాధారణమైన అంశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి భూములు పరిరక్షించండి

## సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**చేవెళ్ల అక్టోబర్ 7(నినాదం):** భూ బకాసురుల చెర నుంచి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభు లింగం అన్నారు.మంగళవారం చేవెళ్ల మండలంలోని న్యాలట గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 240 గల భూమిని కొంతమంది భూకబ్జాదారులు కొంతమంది రాజకీయ నాయకులు కబ్జా చేసి క్రయవిక్రయాలు చేస్తున్నారని, సీపీఐ గ్రామ కార్యదర్శి పాపయ్య ఆధ్వర్యంలో, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రవలింగం పాల్గొని చేవెళ్ల తాసిల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ చేవెళ్ల మండల పరిధిలోని ప్రభుత్వ భూమి 240 లో గల భూమిని కొంతమంది భూ బకాసురులు, కబ్జాలు చేస్తున్నారని,ఆ ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి కాపాడలని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఆ స్థలాన్ని పరిశీలించి గతంలో ప్రభుత్వము పట్టాలు ఇచ్చిన వారికి ఇవ్వాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ గ్రామ శాఖ కార్యకర్తలు కిష్టయ్య అంజయ్య సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐపై దాడి రాజ్యాంగంపై గొడ్డలి పెట్టు

## చేవెళ్ల బార్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో నిరసన, విధులు బాయ్ కాట్

## దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్‌పై

## కఠినచర్యలు తీసుకోవాలి



**చేవెళ్ల, అక్టోబర్7(నినాదం):** భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడి చేయడమంటే రాజ్యాంగంపై దాడి చేయడమేనని చేవెళ్ల కోర్టు న్యాయవాదులు మండిపడ్డారు.మంగళవారం చేవెళ్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ముకురమ్ నర్సిములు ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి సందర్భంలోనూ సహించబోమని హెచ్చరించారు. సనాతన ధర్మం ముసుగులో రాజ్యాంగాన్ని అవమానించేలా.. దేశ అత్యున్నత పదవుల్లో ఒకరైన సీజేఐపై షూతో దాడికి యత్నించడం దారుణమని మండిపడ్డారు. నిందితుడు న్యాయవాది రాకేష్ కిషోర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను కాపాడటానికి ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ వెంటనే చర్యలు తీసుకోవాలనీ కోరారు.కోర్ట్ బహిష్కరణలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఈ రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ పి మల్లేష్, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం,ఈశ్వరయ్య, సీహెచ్ రవీందర్, ఎం శివరాజ్, ప్రదీప్ రెడ్డి,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కే కుమార్, న్యాయవాదులు బిర్ల వెంకటేశం,యాది రెడ్డి, ఎన్ చంద్ర శేఖర్,సురేష్, నాగి రెడ్డి,జైపాల్,తాజుద్దీన్, గౌతం రెడ్డి, రోజా రెడ్డి, విటలయ్య,రాజశేఖర్, రవీందర్, భూపాల్,గోపాల్ గౌడ్,శ్రీనివాస్, సుదర్శన్, ఆనంద్, మహేష్,సతీష్,లోకేశ్వరి, స్వప్న,ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకులో.. దళారీ వ్యవస్థను కట్టడి చేయాలి

## బీసీవై పార్టీ రాష్ట్ర నాయకుడు చక్రధర్ గౌడ్




**సిద్దిపేట(నినాదం):** చిన్నకోడూరు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ లో దళారి వ్యవస్థను కట్టడి చేయాలని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ను రైతులతో కలసి బీసీవై పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ లో క్రాప్ లోన్ విషయమై అధికారులు, దళారులతో కొమ్మకై 5వేల మంది ఖాతా దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయం రీజినల్ మేనేజర్ కు మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. శాఖ పరమైన విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధిత రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై నాయకులు నర్సింహారెడ్డి, తిరుపతి గౌడ్, రాజంపేట రంజిత్, శ్రీకాంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐపై దాడి చేసిన లాయర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

## మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 7(నినాదం):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డాక్టర్ బి.ఆర్ గవాయ్ పై బూటు విసిరిన లాయర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ డిమాండ్ చేశారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సుప్రీంకోర్టులో దాడికి ప్రయత్నించిన విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్, బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ పాల్గొని మాట్లాడుతూ.. భారత ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడానికి ప్రయత్నం చేయడాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుందని, ఇది పూర్తిగా అప్రజా స్వామీకం, 70 ఏళ్ల వయసు గల వకీల్ కి రాజ్యాంగబద్ధంగా ఏ తప్పు చేస్తే ఏమి జరుగుతుందో పూర్తిగా అన్ని తెలుసు అని,తను ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన తనకు ఏమీ కాదని, మా అంటే బార్ కౌన్సిల్ నుండి సస్పెన్షన్ చేస్తారన్నారు. తిరిగి మళ్లీ ఎవడో ఒకడు బూటికాలు నాకి, మళ్ళీ బార్ కౌన్సిల్ నెంబర్ గా కొనసాగించవచ్చు, తనకు ఏమి కాదని అహంభావంతో ఇటువంటి దుశ్చర్యకు పాల్పడ్డాడని, తెలవక చేసిన తప్పును క్షమించవచ్చన్నారు. కానీ పూర్తిగా తెలిసి కావాలని న్యాయవ్యవస్థలో ఉన్నటువంటి కొన్ని సులభ చట్టాలను అలుసుగా తీసుకొని కావాలని ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని, కావున ఇటువంటి దుర్మార్గులను దేశద్రోహం కేసు నమోదు చేసి బహిరంగంగా ఉరితీయాలన్నారు. అప్పుడే ఇటువంటివి పునరావృతం కాకుండా ఉంటాయని, ఈ విషయం భారత దేశ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం అని, సనాతనవాదులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకోవాలని లేనిపక్షంలో అంబేద్కర్ వాదులు అందరూ కలిసి సనాతన వాదులకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆన్నోటి పాల్, తాండ్ర. వెంకటేశ్వర్లు, బొమ్మెర. శ్రీనివాస్, ఆన్నోటి. నాగేశ్వరరావు, ఎర్ర. కామేష్, కూసపాటి.శ్రీనివాస్ గౌని. నాగేష్, రాజు గౌడ్,కొప్పుల. రమేష్,సంజీవ్ గంధం.కల్పన, బడికల. శ్రావణ్, వివిధ షెడ్యూల్, బహుజన, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిని ఖండించాలి



**సిజెఐ గవాయ్ దాడి ఘటన**

**న్యాయవావస్థను దెబ్బతీసే కుట్ర**

**దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి**

**సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**

**సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7(నినాదం):** భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయస్థానంలో జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీసు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయని అన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైది కాదని, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గౌనె మని, నాయకులు మర్రి గోపి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, కైసర్, కత్తెర రాములు, కె ధర్మరాజు, గౌనె సురేష్, గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, మండల రాజు పాల్గొన్నారు.

# ఏ నాయకుడికి డబ్బులు ఇవ్వలేదు

## దడువాయి సంఘం నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (నినాదం) :** మార్కెట్ కమిటీలో కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో ఏ నాయకుడికి ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఎవరు కూడా తమకు డబ్బులు అడుగలేదని దడువాయి సంఘం అధ్యక్షులు నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ లో హమాలీ సంఘం భవనంలో గుమస్తా, దడువాయి, హమాలీ, చాటా కార్మికుల సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రద్ధానంద్ గంజ్ లో పని చేసే కార్మికుల పొట్టన కొట్టాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని , కుట్ర పూరితంగానే డబుల్ బెడ్ రూం ఇళ్ళు రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీలో గుమస్తా, దడువాయి, హమాలీ, చాటా సంఘాలు ఉన్నాయని వారిలో వాస్తవంగా ఇళ్ళు లేని వారిని 120 మందిని గుర్తించి ఆధార్ కార్డులు, ఫోటోలు సంబంధిత అధికారులకు ఇచ్చామని అవి ఎంక్వైరి దశలో ఉన్నాయని తెలిపారన్నారు. కావాలనే కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుమాస్తా సంఘం అధ్యక్షులు బాలాంజనేయ, ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీంధర్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు పరుశురాం, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, చాటా సంఘం అధ్యక్షురాలు అనుసూయ, సెక్రటరి గణేష్, గౌరవ సలహాదారులు ప్యాట వెంకటేశం, మల్యాల రాములు, కొండ వెంకటేశం, మల్లేష్, దాత్రిక ప్రకాష్ తదితరులున్నారు.

# మంత్రి లక్ష్మణ్ కుమార్‌పై.. అనుచిత వాఖ్యలు సరికావు

• శైలేందర్ రెడ్డి



**వెల్గటూర్, అక్టోబర్07(నినాదం):** గత ఆదివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ముస్లిం,మైనారిటీ ల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై సహచర రవాణా శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు హేయనీయమని ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు.వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ తన సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని,సహచర మంత్రి పై ఇష్టారీతిగా అవమానకర పద్ధతి లో మాట్లాడటం సరికాదన్నారు.ఈ విషయం పై ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన,మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని,మంత్రి పై చేసిన వ్యాఖ్యలకు మీడియా వేదికగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు అనుమాల మంజుల,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,నాయకులు గండ్ర శ్రీకాంత్ రావు,మెరుగు నరేష్ గౌడ్,రంగు తిరుపతి గౌడ్, గుమ్ముల వెంకటేష్, వెంకట స్వామి,గొంటి కిరీటి,బిళ్లకూరి తిరుపతి,ఎనగందుల నరేష్, తిరుకోవెల రత్నాకర్,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలి

**నేటి నిరసన కార్యక్రమానికి అనుమతి**

**కోరుతూ సిఐకి వినతిపత్రం అందజేత**



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం):** సోమవారం నిర్వహించిన ఒక మీడియా సమావేశంలో సహచర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాద లేకుండా దున్నపోతు అని దూర్భాలడటం ఇది రాష్ట్ర వ్యాప్తంగా దళిత జాతిని అవమాన పరిచినట్టే అని పలువురు దళిత నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఒక సహచర మంత్రి పై ఇలా మాట్లాటం సిగ్గుచేటు అని వెంటనే బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మా దళిత మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కి బహిరంగ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నేడు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించే నిరసన కార్యక్రమం కోసం జమ్మికుంట పట్టణ సీఐ ని అనుమతి కోరినట్లు టిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు గాజుల భాస్కర్ పాతకాల రమేష్ మోలుగు దిలీప్ నాయకులు మంద రాజేష్ కొలుగూరి నరేష్ ఎలుకపల్లి నాని బండారి ప్రశాంత్ జక్కే ప్రేమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన డిసిపి




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి పోలీస్ పోలీస్ స్టేషన్ న్ను బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ కె. సురేష్ కుమార్, ఐపీఎస్ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్శనలో, ఆయన పోలీస్ స్టేషన్ ప్రాంగణం, ప్రభుత్వ ఆస్తులు, నేర ఆస్తులు, స్టేషన్ రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించారు. ఆయన పిటిషనర్లతో సంభాషించి వారి అభిప్రాయాన్ని పొందారు. ఆయన కుటుంబ కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది, స్టేషన్ సిబ్బందితో స్నేహపూర్వకంగా సంభాషించి వారి యోగక్షేమాలు, సంక్షేమం,భత్యాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ధర్మసమాజ్ పార్టీ

## డీఎస్పీ మండల అధ్యక్షుడు సందీప్



**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ బరిలో ఉంటుందని కరీంనగర్ జిల్లా జమ్మికుంట ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్ష మాడుగుల సందీప్ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మండలంలో ఉన్న జడ్పిటిసి, అన్ని ఎంపిటిసి సర్పంచ్ వార్డ్ మెంబర్స్ స్థానాల్లో పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు. మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాన్యవర్ కాన్షిరాములు కలలు కన్న బహుజన రాజ్యాధికారం ధర్మసమాజ్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి అనే అంశాల సాధన కోసం పోరాటం ,భారత రాజ్యాంగాన్ని రక్షించడం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ సిపిఐ సిపిఎం అన్ని ఐదు శాతం లేని అగ్రకుల సమాజానికి సంబంధించిన పార్టీలేనని విమర్శించారు. 93 శాతం ఉన్న అనగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం కోసం ధర్మ సమాజ్ పార్టీ డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. జమ్మికుంట మండలంలో స్థానిక సమస్యల కోసం పార్టీ పోరాడుతుందని తెలిపారు. విద్యావంతులైన బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదలు ధర్మసమాజ్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. బీసీ ఎస్సీ ఎస్టీ విద్యావంతులు మేధావులు ధర్మ సమాజ్ పార్టీ నుంచి పోటీ చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు



**పాలేరు అక్టోబర్.7( నినాదం):** కూసుమంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయి పై జరిగిన మతోన్మాద దాడిని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు.పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి, కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ. వెంకన్న మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాదం పెరిగిపోతోంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరిగే స్థితి రావడం అత్యంత ఆందోళనకరం" అని అన్నారు.మతం ముసుగులో రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు జరుగుతున్నాయని, బిజెపి పాలనలో ధనవంతులు మరింత ధనవంతులవుతూ, పేదలు మరింత దారిద్ర్యం లోకి నెట్టబడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అందరూ కలసి పోరాడాలని పిలుపునిచ్చారు.జస్టిస్ గవాయి ధైర్యవంతమైన స్పందన ఇతర న్యాయమూర్తులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తిపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే. సురేష్, డివిజన్ నాయకులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, బుర్ర సైదులు, బత్తుల ఉప్పలయ్య, పోకల ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

